నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


శనివారం 27 ఏప్రిల్ 2024 పేజీలు 8


# ఫార్మా కంపెనీలతో నారాయణఖేడ్

## అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా...!

### జన జాతర సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడానికి సహాయ సహకారాలు అందిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు శుక్రవారం పెద్ద శంకరంపేట లో నిర్వహించిన జన జాతర సభలో పాల్గొని మాట్లాడారు 2000 ఎకరాల భూమి సేకరిస్తే ఈ ప్రాంతానికి ఫార్మా కంపెనీలను తీసుకువస్తానన్నారు తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి అన్నారు ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మహిళా ఐటిఐ ని మంజూరు చేస్తానన్నారు ఇక్కడి ప్రాంత విద్యార్థుల కోసం రెండు కోట్ల రూపాయలతో 24. 7 స్పెషల్ లైబ్రరీని ఏర్పాటు చేస్తానన్నారు టిఆర్ఎస్ బిజెపిలో ఒకటై కాంగ్రెస్ను ఓడించాలని చూస్తున్నాయని వారి ఆశలు గల్లంత కావటం ఖాయమన్నారు బిజెపి అంటే బ్రిటిష్ జనతా పార్టీ అని కులాల మధ్యన చిచ్చుపెట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు పేద వాళ్ళ కళ్ళల్లో ఆనందం చూడడం కోసమే ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టామన్నారు దొరల పాలనకు చరమగీతం పాడి ప్రజా పాలన తీసుకొచ్చిన ఘనత తెలంగాణ ప్రజలకు దక్కిందన్నారు మోడీ కేడి కలిసి సిలిండర్ ధరను పెంచారని ఆడవాళ్ళ కళ్ళలో ఆనందం చూడడం కోసమే 500 కి సిలిండర్ అందిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి జూకల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాజీ మంత్రి మాండ వెంకటేశ్వరరావు ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ సెట్ కార్ స్థానిక నాయకులు ఆర్ మధు రాజేందర్ గౌడ్ ఆర్యన్ సంతోష్ సురేందర్ రెడ్డి నారా గౌడ్ జయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెసోళ్ల నమ్మితే...

# నట్టేట ముంచుతారు..!

- అధికారంలో ఉండి నీళ్లు, కరెంట్ ఇస్తలేరు
- మీకు సేవ చేయడానికి వస్తున్నా.
- నన్ను ఆశీర్వదించి గెలిపించండి

### ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి



జగదేవ్ పూర్,మేజర్ న్యూస్ : కాంగ్రెసోళ్ల నమ్మి గెలిపిస్తే ప్రజలను నట్టేట ముంచుతున్నారని రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి సరిపడా సాగునీరు, విద్యుత్ ఉన్నప్పటికీ సరఫరా చేయలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి జగదేవపూర్ మండలంలోని పీర్లపల్లి మాజీ సర్పంచ్ అంకిల్ల యాదిరెడ్డి జగదేవపూర్ లో ఏర్పాటు చేసిన రుద్ర ట్రేడర్స్ షాప్ ప్రారంబానికిని ముఖ్య అతిథిగా హాజరై ఆరోపించారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాతో మాట్లాడుతూ గత కేసీఆర్ 10 సంవత్సరాల కాలంలో కరువు కాటకాలతో తల్లడిల్లిన తెలంగాణ లో గోదావరి జలాలు పారించి తాగు, సాగు నీటి గోస తీర్చిన ఘనత కేసీఆర్ కె దక్కిందన్నారు. ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడంలో నాలుగు మాసాలలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైపల్యం చెందిందన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయక పోగా, ఉన్న కరెంటు, నీళ్లు ఇవ్వడం లేదన్నారు.కేసీఆర్ ప్రభుత్వం లేని లోటు నేడు ప్రజలకు స్పష్టంగా వారి కళ్ళకు కనిపిస్తుందన్నారు.


వివరాలు 3లో


# బహుళ అంతస్తుల నిర్మాణాలు

## అడ్డుకోని అధికారులు..!

- ప్రభుత్వాదాయానికి భారీగా గండి..!
- నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న కార్యదర్శి..!
- నిర్మాణదారుల వద్ద భారీగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు గ్రామ కార్యదర్శి పై ఆరోపణలు..!





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి:జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఇస్నాపూర్ గ్రామ పరిధిలో అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా భారీగా బహుళ అంతస్తుల నిర్మాణాలు యదేచ్ఛగా సాగుతున్నా అధికారులు దృష్టి సారించకపోవడం అనుమానాలకు తావిస్తుంది.ఇస్నాపూర్ గ్రామ పరిధిలో నిబంధనల ప్రకారం ఎన్ని అంతస్తుల వరకు అనుమతులు గ్రామపంచాయతీ ఇవ్వవలసి ఉంటుంది..? అంతకుమించి బహుళ అంతస్తులు నిబంధనలకు విరుద్ధంగా నిర్మింపబడితే ఎలాంటి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది..? ఇవేవీ స్థానిక గ్రామ కార్యదర్శి పట్టించుకోకపోవడం చూస్తుంటే ఆయన నిర్మాణదారుల వద్ద భారీగా వసూలుకు పాల్పడుతున్నట్లు ఈయనపై ఇస్నాపూర్ లో బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి..!నిత్యం జిల్లా స్థాయి అధికారులు,మంత్రులు ప్రయాణించే జాతీయ రహదారికీ ఆనుకుని నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నా ఇస్నాపూర్ గ్రామ కార్యదర్శి నిమ్మకుండడం వెనక మర్మమేమిటో అర్థం కాని చందంగా మారింది.ఇస్నాపూర్ ఆంధ్ర కాలనీ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా ఓ నిర్మాణదారు జాతీయ రహదారికి ఆనుకుని బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టడం వివాదాస్పదంగా మారింది.


వివరాలు 3లో

# నిండు మనసుతో ఆశీర్వదించండి

- మల్కాజ్‌గిరి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి
- నన్ను గెలిపిస్తే మల్కాజిగిరి నియోజకవర్గానికి సేవ చేసుకుంటా..
- సీఎం రేవంత్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం





కూకట్‌పల్లి, మేజర్‌న్యూస్ : పార్లమెంటు ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శుక్రవారం మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి నిర్వహించిన ప్రచారానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎల్ఐజి, ఎంఐజి ఫ్లాట్స్ ప్రాంతంలో తిరిగి కాంగ్రెస్ అభ్యర్థి అయిన తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మహిళా అభ్యర్థి కావడంతో మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి స్వాగతం పలికారు. ప్రజలతో మమేకం కావాలన్న ఉద్దేశంతో టీ సెంటర్ వద్ద టీ కాసి తాగడం విశేషం. గతంలో మరప్పుడు లేని విధంగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి ప్రజల నుండి ఆశించినంతగా స్పందన రావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెలివేరుస్తోంది. ఈ సందర్భంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల ఆమెతో అధికారంలోకి వచ్చిందని ఇప్పటికే ఐదు గ్యారంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పరిష్కరించారని అన్నారు. ఎన్నికల తర్వాత మిగిలిన హామీలను కూడా అమలు చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, జస్వంత్ రావు,( దేశాలు) ప్రవీణ్ కుమార్ , బి బ్లాక్ అధ్యక్షురాలు ర్ష్మే ,పొన్నం రజిత, మేకల మైకల్, సంజీవ్ రావు, అరవింద్ రెడ్డి, ఫణీంద్ర ,రాజేష్ గౌడ్, నలిని కాంత్, భీమ్ రావు, మారుతి, వాణి ,సుజాత, నిర్మల ,వెంకటేశ్వరరావు, నాయకురాలు పాల్గొన్నారు.

# భారతదేశ అభివృద్ధి భాజపాతోనే

మల్కాజ్ గిరి సీటు మోడీకి కానుకగా ఇద్దాం..

ఈటల రాజేందర్ గెలుపు ఖాయం: వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం బిజెపి పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ కి రోజురోజుకు ప్రజల మద్దతు పెరుగుతూ వస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్లో ఈటెల రాజేందర్ గారి డోర్ టు డోర్ ఎన్నికల ప్రచార కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృాఎద్ధిని చూసి త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఈటల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తే మన నియోజకవర్గ ఎంతో అభివృాఎద్ధి చెందుతుందని తెలిపారు. అదేవిధంగా పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బిజెపికి ఈసారి ప్రజలు బ్రహ్మరథం పట్టాలని సూచించారు. గడచిన పదేళ్ల అభివృాఎద్ధిని చూసి మోదీ నాయకత్వాన్ని గుర్తించి ఓటు వేయాలని కోరారు. అదేవిధంగా రేపటి తరాలకు మంచి భవిష్యత్తు అందాలంటే ఒక బీజేపీ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాం కళాశాల సోషియాలజీ డిపార్టు మెంట్ బ్రోచర్ ఆవిష్కరణ

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :నిజాం కళాశాలకు చెందిన సోషియాలజీ డిపార్టు మెంట్ ఆఫర్ చేస్తున్న వివిధ కోర్సులు, వాటి ప్రత్యేకతలు, ఉపాధి అవకాశా లు, ఫ్యాకల్టీ మెంబర్స్ ప్రొఫైల్స్ సంబంధి ంచిన వివరాలతో కూడిన బ్రోచరును శుక్రవారం నిజాం కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి . బీమా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సోషియాలజీ విభాగం ఇన్చార్జ్ హెడ్ డాక్టర్ డి. తిరుపతి, డాక్టర్ పి మాలతి, డాక్టర్ సిహెచ్ .పరందాములు, స్టూడెంట్స్ అడ్వైజర్ మహమ్మద్ అలీ పాల్గొన్నారు. నిజాం కళాశాలలో బి. ఏ సోషియాలజీ కోర్సు ను (హెచ్ ఎస్ జి, పి ఎస్ పి, పి ఎస్ ఎం, ఎస్ యు పి)నాలుగు గ్రూపులతో, ఎం.ఏ సోషియాలజీ కోర్సును నాలుగు సెమిస్టర్ లతో, పీజీ డిప్లమా ఇన్ క్రిమినాలజీ అండ్ కరెక్షనల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సును రెండు సెమిస్టర్ లతో, పీజీ డిప్లమా ఇన్ డెవలప్మెంట్ మేనేజ్మెంట్ అండ్ రీసెర్చ్ మెతడాల జీ కోర్సును రెండు సెమిస్టర్ లతో, హ్యూమన్ రైట్స్ అండ్ పర్సనాలిటీ డెవలప్మెంట్ కోర్సును ఆరు నెలల కాలపరిమితితో నిర్వహిస్తున్నట్లు సోషియాలజీ విభాగం ఇన్చార్జ్ హెడ్ డాక్టర్ డి. తిరుపతి తెలిపారు .



# స్టేట్ ర్యాంకర్ హన్సికను అభినందించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో సుభాష్ నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్ కు చెందిన రామినేని హన్సిక ను శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కూకట్పల్లి నారాయణ గర్ల్స కాలేజీలో ఎంపీసీ విభాగంలో చదువుతున్న హన్సిక (993/1000) మార్కులు సాధించింది. అత్యుత్తమ మార్కులతో రాష్ట్ర స్థాయిలో రావడం సంతోషమని ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, ఏ. వి శేషాచారి, హన్సిక తండ్రి వెంకట్రామయ్య (వెంకట్) వేణు తదితరులు పాల్గొన్నారు.

# నిజాం కళాశాలలో పూర్వ విద్యార్థుల ఫ్లెక్సీలతో డుయునో బోర్డుల ఏర్పాటు




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ఉస్మానియా యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తక్షు కార్యక్రమంలో భాగంగా నిజాం కళాశాలలో గత మూడు రోజులుగా పలు కార్యక్రమాలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి . బీమా ఆదేశాల మేరకు వివిధ డిపార్ట్ మెంటుల లో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. కాగా నిజాం కళాశాల లో చదువుకున్న ప్రముఖ పూర్వ విద్యార్థుల ఫ్లెక్సీలతో డు యు నో ( మీకు తెలుసా...?) బోర్డు లను శుక్రవారం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. భీమా ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన ప్రముఖుల చిత్రాల వద్ద విద్యార్థు లు, అధ్యాపకులతో కలిసి ఫోటోలు దిగారు. అనంత రం ప్రొఫెసర్ బి .బీమా మాట్లాడుతూ ... 137 సంవత్సరాల చరిత్ర కలిగిన నిజాం కళాశాలలో ఎంతో మంది విద్యార్థులు చదు వుకొని ఉన్నత స్థానాలకు ఎదిగారని చెప్పారు. ఇందులో ప్రముఖులైన వారు కూడా ఉన్నారని వారి గురించి ప్రిన్సిపాల్ వివరించారు. ఇలాంటి చిత్రాల ప్రదర్శనతో విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు కూడా ఎంతో స్ఫూర్తి కలుగుతుందని ప్రొఫెసర్ బి .బీమా వివరించారు. ఈ బోర్డులు పర్మినెంట్ గా ఉండే విధంగా ఏర్పాటు చేశారు . ప్రముఖుల చిత్రాల తో పాటు వారి గురించి క్లుప్తంగా వివరించారు. నిజాం కళాశాల మొదటి ప్రిన్సిపాల్ అఘోరనాథ్ చటోపాధ్యాయ, అంతరిక్ష భారత మొదటి వ్యోమగామి రాకేష్ శర్మ, ప్రముఖ సినీ దర్శకులు శ్యామ్ బెనగల్, ఇండియన్ క్రికెట్ టీం మాజీ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్, ఉమ్మడి ఏపీ మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి, సైంటిస్ట్ ప్రొఫెసర్ తాకిఖాన్, ఇండియన్ మిలిటరీ లెఫ్టినెంట్ జనరల్ విక్రమ్ అప్పలస్వామి, కల్నల్ డాక్టర్ వి ఆర్ కె ప్రసాద్, తెలంగాణ ఉద్యమ జేఏసీ ఫౌండర్ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం, సినీ నటుడు బాలకృా ఎష్ణ, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మాజీ మంత్రి కేటీఆర్, ఐఏఎస్ అధికారులు శైలజ రామయ్యే ర్, శర్మ, ఐపీఎస్ అధికారులు సివి ఆనంద్, అబ్రహం, స్టీఫెన్ రవీంద్ర లు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బిజె రావు, ఓయూ మాజీ విసి ప్రొఫెసర్ ఎస్ సత్యనారాయణ తదితరుల చిత్రాలతో బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిజాం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి .ఉపేందర్ రెడ్డి, అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రేణుక, స్టూడెంట్స్ అడ్వైజర్ మహమ్మద్ అలీ, ఈవో సి కోఆర్డినేటర్ డాక్టర్ బి తిరుపతి, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ పరంధాములు, ఐక్యూ ఏసీ మెంబర్ డాక్టర్ పి మాలతి, ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రైనర్ ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. చెర్లపల్లి సెక్షన్ లో జలమండలి మేనేజర్ (ఏఈ ) గా వి . సందీప్ కుమార్ శుక్రవారం నూతన బాధ్యత లు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రతి రోజూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో తన ప్రతిభను చాటిన జాయ్ జస్వంత్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎసయ్యా మనుమడు జై జస్వంత్ ఇంటర్ ఫలితాల్లో తన ప్రతిభను చాటాడు శ్రీ చైతన్య కాలేజీ బౌరంపేట్ కాలేజీలో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ బైపిసి గ్రూప్ లో 1000 మార్కుల గాను 959 మార్కులను సాధించి తన ప్రతిభను చాటాడు కాలేజీ యాజమాన్యం మరియు స్నేహితులు బంధుమిత్రులు మరియు పలువురు జస్వంత్ ను అభినందించారు

# బీఆర్ఎస్ నిల్ కాంగ్రెస్ ఫుల్

మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నిర్వాహకంతో దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని మిరుదొడ్డి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ నిల్ చేసి కాంగ్రెస్ ఫుల్ చేయడానికి ఎంపీపీ గజ్జెల సాయిలు సర్వం సన్నద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.సుమారు 500 మందితో ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ లో చేరుతున్నట్లు సమాచారం.ప్రజల కోసం ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిది ప్రజలకు అందుబాటులో లేకుండా ఉండడం వల్లే ప్రజల మనోభావాలను దెబ్బతీయకుండా ప్రజల కోసం పని చేసే ప్రభుత్వనీలో చేరుతున్నట్లు తెలుస్తుంది.రాజకీయాలలోకి వచ్చిన నిజమైన నాయకుడు కుల మతాలను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయరనే ప్రచారం నడిస్తుంది.దళిత నాయకుడు ఎదగరాదనే దురుద్దేశంతో ఎమ్మెల్యే ప్రవర్తన ఉందనే ఆరోపణలు వస్తున్నాయి.అసెంబ్లీ ఎన్నికలు జనప్పటినుంచి ఇప్పటి వరకు ఏనాడు ఎమ్మెల్యే ప్రజల సమస్యలపై దృష్టి పెట్టలేదనే చర్చ సాగుతోంది. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి ఎంపీపీ గజ్జెల సాయిలు కు మధ్య సాగుతున్న పోరాటమంటూ సర్వత్రా చర్చనీయాంశం అయింది.స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వచ్చే నాయకులకు బుద్ధి చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందంటూ పలువురు అంటున్నారు.స్థానిక ఎమ్మెల్యే వల్ల దుబ్బాక నియోజకవర్గంలో వచ్చే లోక్ సభ ఎన్నికలలో బి ఆర్ ఎస్ అభ్యర్థి కి గట్టి షాక్ తగలనున్నట్లు చర్చ సాగుతోంది.బి ఆర్ ఎస్ అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఎందుకు దుబ్బాక నియోజక వర్గ నాయకులను ఎందుకు సమన్వయం చేయలేక పోతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. బి ఆర్ ఎస్ అభ్యర్థి నిజంగా గెలుపొందాలనే ఉద్దేశ్యం హరీష్ రావు కు ఉంటే పట్టించుకునే వారని పలువురు అంటున్నారు. మిరుదొడ్డి మండలం తరువాత నియోజక వర్గం పరిధిలోని అన్ని మండలలో,గ్రామాలలో ఎంపీపీ గజ్జెల సాయిలు పర్యటించి ఎమ్మెల్యే నిర్వహకం ఎండగడుతాడనే ప్రచారం సాగుతోంది. ఏది ఏమైనా ఎన్నికల సమయంలో నాయకులను , కార్యకర్తలను సమన్వయం చేయలేకపోతే పార్టీకి ఎదురు దెబ్బ తగలక తప్పదంటూ పలువురు రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

# కాంగ్రెసోళ్ల నమ్మితే... నట్టేట ముంచుతారు..!

## : ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి

బీఆర్ఎస్ ప్రభుత్వం హాయాంలో గజ్వేల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి యాబాయ్ ఎండ్ల ముందుకుపోయిందని వారు గుర్తు చేశారు. గత ఎమ్మెల్యే ఎన్నికల్లో మాయ మాటలు చెప్పిన రఘునందన్ రావుకు దుబ్బాక ప్రజలు వారి ఓటుతో బుద్ధి చెప్పారని, ఎంపీ ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదన్నారు. జిల్లా కలెక్టర్ గా సిద్దిపేట ను అభివృద్ధిలో దేశంలోనే పదవ స్థానానికి తీసుకుపోవడం జరిగిందన్నారు.తమలా యువతీ యువకులను తీర్చి దిద్దడం కోసమే గెలిచిన నెల రోజుల్లో 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ప్రతి నియోజకవర్గంలో యువతీ యువకులకు ఉచితంగా కోచింగ్ సెంటర్లను, వృత్తి నైపుణ్య కేంద్రాలు ఏర్పాటు చేసి జాబ్ మేళా ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.ప్రతి నియోజకవర్గంలో ఒక ఫంక్షన్ హాల్ నిర్మించి నిరుపేదలకు ఒక్క రూపాయి కె అందిస్తామన్నారు.పోటీలో ఉన్న అభ్యర్థుల చూసి ఓట్లెయ్యాలని ఆయన కోరారు. జగదేవ్ పూర్ ప్రజలతో తనకు ఎంతో అనుబంధం ఉందని, ఇక్కడి అభివృద్ధి లో తన భాగస్వామ్యం ను గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఇచ్చిన మెజారిటీ తనకు ఇచ్చి బంపర్ మెజార్టీతో గెలిపించసాలని కోరారు. అనంతరం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ కార్యకర్తలతో మాట్లాడారు..ప్రతి ఒక్కరు కేసీఅర్ మాదిరిగా గడప గడపకు వెళ్లి బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. కాంగ్రెస్ వైఫల్యాలను వివరించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు కేశిరెడ్డి నర్సింహా?మరెడ్డి, గుండ రంగారెడ్డి, ఎంపిటీసి కొత్త కవితా శ్రీనివాస్ రెడ్డి ఎక్బాల్ బట్టు సుధాకర్ రెడ్డి కుమ్మరి కనకయ్య పార్టీ కార్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

-మేడే సందర్భంగా ఆటల పోటీలు
-నేడు సిద్దాపూర్ లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం
-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మికులకు అనుకూలంగా ఉన్న చట్టాలను మార్చి పెట్టుబడుదాలకు ఉపయోగపడే విధంగా చట్టాలు మార్చడం దుర్మార్గమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు. మేడే పురస్కరించుకొని ఆటల పోటీలు మేడే నిర్వాణ కమిటీ నిర్వహించడం జరుగుతుంది. ఈరోజు సిద్దాపూర్ కాలనీలో ఉన్న ఈద్గా మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల్లో పనిచేస్తే కార్మికుల యొక్క నైపుణ్యాన్ని వెలికితీయడం కోసం ఆటల పోటీలు ఉపయోగపడతాయన్నారు. కార్మికుడు పరిశ్రమలో 8 గంటలు పని చేస్తూనే ఈ క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. కానీ నేటి పాలకులు కార్మికులకు అనుకూలంగా ఉండే చట్టాలను మొత్తం మార్చి పెట్టుబడుదారులకు అనుకూలంగా తయారు చేస్తున్నారు ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 12 గంటలు పని విధానాన్ని తెస్తున్నారు కార్మికుల మధ్య చీలికలు సృష్టిస్తున్నారు. కార్మిక హక్కులను కాపాడడం కోసం కార్మికులందరూ ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో మెదక్ ఎంఆర్ఎఫ్ ప్లాంట్ ,ఎమ్ఆర్ఎఫ్ ఏపిఎల్ పరిశ్రమ, పెట్ పెన్నర్ పరిశ్రమ కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడే నిర్వహణ కమిటీ సభ్యులు బొబ్బిలి రాజయ్యా టి అనిల్ ఎన్ శ్రీనివాస్ మల్లేశం నాయుడు నాగరాజు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండల గ్రామానికి చెందిన ఆత్మకూరి రాజు సెట్ నూతన గృహం నారాయణఖేడ్ మున్సిపాలిటీ లో నూతన గృహప్రవేశం ఉన్నందున అట్టి కార్యక్రమానికి హాజరై నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి వారికి శాలువా కప్పి సన్మానించిన రాజు సేట్ ఈ కార్యక్రమంలో వారి వెంట కాశినాథ్ సెట్ మాజీ సిడిసి చైర్మన్ నర్సింహా రెడ్డి మాజీ సర్పంచ్ దినీగభర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బి.రాజు శ్రీకాంత్ రెడ్డి కొండల్ రెడ్డి సత్యం సెట్ దత్తు బంధుమిత్రులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికా అందజేత



నిజాంపేట్ సూర్య మెజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ మునిగేపల్లి గ్రామంలో 28/04/2024 ఆదివారం నాడు శ్రీ హనుమాన్ దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన మునిగేపల్లి గ్రామ యువకులు ప్రజలు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బహుళ అంతస్తుల నిర్మాణాలు

మొదటిపేజీ తరువాయి...

ఇది కాస్త దుమారం లేవడంతో ఇస్నాపూర్ గ్రామ కార్యదర్శి తూతూ మంత్రంగా నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారు. ఇప్పుడు ఎవరైనా ఆ భవనం వద్దకు వెళ్లి విచారిస్తే ఏకంగా ఇస్నాపూర్ గ్రామ కార్యదర్శి కల్పించుకొని నిర్మాణదారు వద్ద డబ్బులు ఇప్పిస్తున్నట్లు బహిరంగ ఆరోపణలు ఉన్నాయి..?★అంతేకాకుండా గ్రామ పరిధి నందిగామ రోడ్డు శివాలయం వెనక భాగంలో రెండు భారీ బహుళ అంతస్తుల నిర్మాణాలు కనీస నిబంధనలు పాటించకుండా నిర్మితమౌతున్నా గ్రామ కార్యదర్శి ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కాని విషయం గా ఉంది..!అంతేకాకుండా ఇస్నాపూర్ గ్రామ పరిధి లోని కొన్ని కుంటలు,బఫర్ జోన్లు,ఎఫ్టిఎల్ ప్రాంతాలలో యదేచ్ఛగా నిర్మాణాలు సాగుతున్నా ఈయన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది.ఎవరైనా ప్రశ్నిస్తే వాటికి నేను అనుమతులు ఇవ్వలేదు. ఇంతకుముందు ఉన్న అధికారి ఇచ్చారు.అని సమాధానం దాటవేస్తున్నారు.నిజమే జొగాక..!మరి ఇప్పుడు ఈయన వాటి నిర్మాణదారులను ఈ నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయనీ అపే బాధ్యత ఈయనపై లేదా అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు..!

## మేజర్ పంచాయతీలో నామమాత్రపు ఆదాయం..!

ఇస్నాపూర్ గ్రామపంచాయతీ వాణిజ్య రంగంగా,పారిశ్రామిక వాడగా ఎంతో గుర్తింపు పొందిండీ.ఈ ప్రాంతంలో ఇస్నాపూర్ గ్రామం ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. కాగా ఈ పంచాయతీకీ ఆదాయం సైతం అదే స్థాయిలో ఉండాలి.కానీ ఆదాయం మాత్రం నామమాత్రంగా ఉన్నట్లు తెలుస్తుంది.మరి లోపం ఎక్కడుంది..?ఆదాయం ఆశించిన మేర రాకపోవడానికి గల కారణాలు ఏమిటి..? నాయకుల ప్రభావమా..? లేక అవినీతి బాగోతమా..?మొత్తానికి గ్రామపంచాయతీ అదాయానికి ఎక్కడ గండిపడుతుందో విశ్లేషించి ఆదాయ మార్గాలను సుగమం చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ఇస్నాపూర్ గ్రామ కార్యదర్శి బాధ్యతగా వ్యవహరిస్తే అక్రమ నిర్మాణాలు సాగుతాయా..?అన్న చర్చ సైతం సాగుతోంది.గ్రామ కార్యదర్శులు గ్రామ పంచాయతీ ఆదాయాన్ని గాడిలో పెట్టాల్సిన అవసరం ఉంటుంది.కానీ మామూళ్లకు తలొగ్గి గ్రామపంచాయతీలను తిరోగమనంలో పడేస్తున్నారు.జిల్లా కలెక్టర్ ప్రతి విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి అవినీతి లేని జిల్లాగా చూడాలని ప్రణాళికలు రచిస్తుంటే కిందిస్థాయి అధికారులు మాత్రం పాత పద్ధతి విడడం లేదు. ఇకనైనా ఇస్నాపూర్ గ్రామ కార్యదర్శి సక్రమంగా విధులు నిర్వర్తించి అక్రమ నిర్మాణదారులకు కళ్ళెం వేయాల్సిన అవసరం ఎంతో ఉంది..!

# ముదిరాజుల భవిష్యత్తు...
## కేసిఆర్ చేతుల్లోనే భద్రం - బీఆర్ఎస్

అభ్యర్థి వెంకట్రాం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం -
గ్రామాల్లో బిఆర్ఎస్ కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు చేద్దాం
- కాంగ్రెస్, బీజేపి నాయకుల మాటలు నమ్మొద్దు
ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు , లీగల్ సెల్ కార్యదర్శి కొట్టాల యాదగిరి,



తూప్రాన్ మేజర్ న్యూస్ : తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ చేతుల్లోనే ముదిరాజుల భవిష్యత్తు పదిలంగా ఉంటుందని, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి మద్దతుగా గ్రామాల్లో ముదిరాజులు ఏకగ్రీవ తీర్మానాలు కూడా చేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు , హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తూప్రాన్ మండలం కొనాయపల్లి పీబీ గ్రామంలో ముదిరాజ్ కులస్తులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కొట్టాల మాట్లాడుతూ ముదిరాజులంతా వెంకటరామిరెడ్డికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ముదిరాజుల ఆర్థికాభివృద్ధికి కేసీఆర్ ప్రతిష్టాత్మక పథకాలు ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు. బిజెపి , కాంగ్రెస్ అభ్యర్థుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని , విడిపోతే నష్టపోతామని , గోస పడతామని స్పష్టం చేశారు. చెరువులు , కుంటలు , ప్రాజెక్టులలో చేపలు పట్టే హక్కులు కల్పించడంతోపాటు ముదిరాజ్ ఆత్మగౌరవ భవన నిర్మాణానికి కోకాపేటలో విలువైన 5 ఎకరాల భూమి , రూ 5 కోట్లు కేటాయించిన ఘనత కేసిఆర్ కు దక్కిందని అన్నారు . గతంలో ముదిరాజ్ సామాజిక వర్గాన్ని ఓటు బ్యాంకుగా వినియోగించుకొని అనంతరం పట్టించుకోకపోగా , అందుకు భిన్నంగా కేసీఆర్ సాహసోపేత నిర్ణయాలతో అట్టడుగున నిలిచిన ముదిరాజుల అభ్యున్నతికి పెద్దపీట వేసి ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని గోస పడకుండా కెసిఆర్ కు, బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి అండగా నిలిచే మంచి నిర్ణయం తీసుకుందామని సూచించారు. అయితే గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో 6 లక్షల మత్స్యకార్మిక సభ్యత్వాలు ఇవ్వగా , సబ్సిడీపై టూ వీలర్స్ , త్రీ వీలర్స్ , ఫోర్ వీలర్స్ అందినీచి సమాజంలో ముదిరాజులు గౌరవప్రదంగా బ్రతికేందుకు చొరవ చూపినట్లు చెప్పారు. కులాల పేరిట చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్న బీజేపీ అభ్యర్థికి తగిన బుద్ధి చెప్పే విధంగా ముదిరాజులు ఐక్యంగా ఉంటూ అన్ని రకాలుగా ఆదుకున్న కేసీఆర్ కు అండగా ఉందామని, తద్వారా సంపూర్ణ న్యాయం దక్కుతుందని వివరించారు . ఈ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొనయిపల్లి పి బి గ్రా మాజీ గ్రామ సర్పంచ్ కంకణాల పాందు,పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్ర విఠల్, యూత్ అధ్యక్షులు నాగరాజు మరియు మల్కాపూర్ గ్రామానికి చెందిన జిన్నా రాజు, నర్సంపల్లి చింతల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం అభ్యర్థి జహంగీర్ నీ భారీ మెజార్టీతో గెలిపించాలి



మద్దూర్/దూల్మిట్ట. మేజర్ న్యూస్ : అనునిత్యం ప్రజా సమస్యల కోసం పనిచేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం దూల్మిట్ట మండలంలోని తోర్నాల గ్రామంలో హమాలీ కార్మికులతో ముఖ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ 29 రకాల చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. మతతత్వ ఎజెండాను ముందుకు తీసుకెళ్లడానికి దేవుడు పేరుతో రాజకీయాలు చేయడానికి బిజెపి పార్టీకి ముందు వస్తుందని నేడు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కనకరాజు యాదగిరి హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# లద్నూర్‌లో వైభవంగా బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలు



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో శుక్రవారం బొడ్రాయి విగ్ర ప్రతిష్టాపన ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు దుసకంటి రాజేష్ శర్మ వైదిక నిర్వాహలో మహాలక్ష్మి భూదేవి సమేత బొడ్రాయి విగ్రహాలను అర్చకులు శాస్త్రోపకంగా ప్రతిష్టించారు. ప్రతిష్టాపన ఉత్సవాల ఈ సందర్భంగా మద్దూరు మండల జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు సాయంత్రం డబ్బు చప్పుళ్ళ మధ్య మహిళలు ఊరేగింపుగా బోనాలు తీసుకెళ్లి బొడ్రాయికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఇర్రి రాజిరెడ్డి, గౌరవ అధ్యక్షుడు పుట్ట వెంకట రమణారెడ్డి, ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, తాజా మాజీ సర్పంచ్ జీడి కంటే సుదర్శన్, మాజీ సర్పంచ్ జీడి కంటే సురేష్, వచ్చావు కంటే సభ్యులు గ్రామస్తులు కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# బైరాన్‌పల్లిలో ముగిసిన దుర్గమ్మ పండుగ



మద్దూర్/దూల్మిట్ట, మేజర్ న్యూస్ :. దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలో ఈనెల 22న ప్రారంభమైన దుర్గ మాత ప్రతిష్టాపనోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిసాయి. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం, ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మద్దూర్ దూల్మిట్ట మండలాల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, నాగపురి కిరణ్ కుమార్, మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగ్ రావులు దుర్గమ్మ అమ్మవారిని సర్పంచ్ల ఫోరం మాజీ దూల్మిట్ట మండల అధ్యక్షులు చొప్పరి వరలక్ష్మి సాగర్ దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి 20వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఉత్సవాలకు హాజరైన ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల రాజకీయ నాయకులకు దాతలకు ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నందన బోయిన నరసింహులు, తాజా మాజీ సర్పంచ్ బండి శ్రీనివాస్ గౌడ్. ఉత్సవ కమిటీ అధ్యక్షులు గందె మల్లేశం, సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులు, సలహాల కోసం ఎన్నికల పరిశీలకులను సంప్రదించవచ్చు..

ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నికల అంశాలకు సంబంధించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల సాధారణ పరిశీలకులకు ఫిర్యాదు చేయవచ్చని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు.మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలోని మెదక్ నర్సాపూర్, సిద్దిపేట్ ,సంగారెడ్డి గజ్వేల్, దుబ్బాక, పటాన్ చెరు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, సూచనలు, సలహాల కోసంఎన్నికల సాధారణ పరిశీలకులు, సమీర్ మాధవ్ కుర్కోటి, 9652875704, మొబైల్ నంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు.ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో మండలాలు మెదక్ పార్లమెంట్ పరిధిలోకి వస్తాయని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని లోని గెస్ట్ హౌస్ లో ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రజలకు అందు బాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎవరైనా ఫిర్యాదు చేసేవారు స్వయంగా కానీ లేదా ఫోన్ ద్వారా గానీ ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.అలాగే ఎన్నికల వ్యయ పరిశీలకులు సునీల్ కుమార్ మొబైల్ నంబర్ 9871794793 కు ఎన్నికల వ్యయం సంబంధిత అంశాలపై ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు.పోలీస్ పరిశీలకులు రామేశ్వర్ సింగ్ మొబైల్ నెంబర్ 9414285888 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, శాంతి భద్రతల సమస్యలు, సంబంధిత వివరాలు ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు పరిశీలకులు జిల్లాలోనే ఉండి ఎన్నికల వ్యయానికి సంబంధించిన అన్ని అంశాలను పరిశీలిస్తారని తెలిపారు. ఏదైనా ఫిర్యాదులు ఉంటే ఆయన దృష్టికి తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఎవరైనా ఫిర్యాదు చేసేవారు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటన లో వెల్లడించారు.

# బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ కృష్ణారెడ్డి

మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని లద్నూరు గ్రామంలో నూతనంగా నిర్వహిస్తున్న బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మద్దూరు మండల ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సీతాలమ్మ అమ్మవారి దీవెనలు ఎల్లవేళలా గ్రామ ప్రజలపై ఉండి గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని వారు కోరారు. గ్రామంలో బొడ్రాయి శీతలమ్మ అమ్మవారి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండి పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి కమిటీ అధ్యక్షులు రాజిరెడ్డి, ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, తాజా మాజీ సర్పంచ్ జీడి కంటి సుదర్శన్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పుట్ట వెంకటరమణారెడ్డి, నాయకులు చల్ల మహేందర్ రెడ్డి, బాల్ నరసింహ, సోషల్ మీడియా ఇన్చార్జిలు పాకల కిరణ్ కుమార్, ఎర్ర సాయికుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యంలో ప్రజాబలంతో గెలిచి పరిపాలన చేపట్టాలి

- ధన బలంతో ఎన్నికలలో గెలవద్దు.
- రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం.



రాయపోల్, మేజర్ న్యూస్: ఎన్నికలలో పోటీ చేసే రాజకీయ నాయకులు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందాలని ఓటుకు నోటు అనే రీతిలో డబ్బులు పంచి ఎన్నికల్లో గెలుపొందాలని ఆశించకూడదని రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ మెదక్ పార్లమెంటు అభ్యర్థి సిద్దిపేట జిల్లా కలెక్టర్ గా పని చేసినప్పుడు ఎంతోమంది రైతుల ఉసురు పోసుకొని అక్రమంగా భూములు లాక్కొని మల్లన్నసగర్ కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టారు. ఆ రైతులకు సరైన పరిహారం చెల్లించకుండా హరిగోస పెట్టాడు. ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామంలో రైతు తన ఇంట్లో చితి పేర్చుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెంకటరామిరెడ్డి వలనే జరిగిందన్నారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న నీలం మధు పదవి కోసం బీఆర్ఎస్, బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీలోని మారుతూ ముదిరాజ్ బిడ్డని కులం పేరు చెప్పుకొని పదవి ఆకాంక్షతో పోటీ చేస్తున్నారు. రఘునందన్ రావు గత పది సంవత్సరాలుగా బిజెపి పార్టీలోనే ఉంటూ నిత్యం ప్రజా సమస్యలపై ప్రభుత్వంతో పోరాడుతున్నారు. అలాంటి రఘునందన్ రావును పార్లమెంట్ ఎన్నికలలో గెలిపిస్తే మెదక్ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటారన్నారు. దేశ రక్షణకు సైనికులు కాపలా ఉంటే ఆ సైనికులకు రక్షణగా మోడీ ప్రభుత్వం నిలుస్తుందన్నారు. అలాంటి మోడీ సర్కార్ ని మరొకసారి అధికారంలోకి తేవడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రజాబలంతో గెలిచి పరిపాలన చేపట్టాలి కానీ ధన బలంతో ఎన్నికలలో గెలవద్దన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని అనుసరించి ఓటర్లకు డబ్బులు పంచి గెలవాలనుకోవడం ప్రజాస్వామ్య పద్ధతి కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమంగా న్యాయ నిర్ణేతలు అయినప్పటికీ కొంతమంది బీఆర్ఎస్ నాయకులు ఓట్ల బ్రోకర్లుగా మారి,ఓట్ల కొనుగోలు కార్యక్రమనికి పాల్పడుతున్నారని దీనిని సమాజంలో ఉన్న ఉద్యోగ,ఉపాధ్యాయ,విద్యార్థి మేధావి వర్గం ఎక్కడికక్కడ ఖండించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండలాధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, బిజెపి మండల ఉపాధ్యక్షులు సంతోష్ రెడ్డి, నాయకులు మహేష్,శ్రీకాంత్,రవి, సాయి కిరణ్ గౌడ్, మహేశ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# శంకరంపేటలో తలపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు తరలి వెళ్లిన రాయికోడ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్ శెట్కర్ గారి ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నాడు పెద్ద శంకరంపేట లో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షోలో మరియు బహిరంగ సభకు రాయికోడ్ మండలం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్ళినారు ఈయొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, డాక్టర్ వెంకటేశం, శివకుమార్, మచ్చేందర్ ,వినయ్ కుమార్, నాగయ్య , తదితరులు పాల్గొన్నారు



# మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావుని మర్యాదపూర్వకంగా కలిసిన పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు పక్షాన సిద్దిపేటలో ప్రచారాన్ని నిర్వహించిన మాజీ శాసన సభ్యులు మైనం పల్లి హనుమంతరావుతో కలిసి ప్రచారంలో పాల్గొన్న పులిమామిడి రాజు మరియు వారి మిత్ర బృందం. మొదటగా మైనం పల్లి హనుమంతరావు పులిమామిడి రాజుకు పార్టీలో చేరిందుకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి పులిమామిడి రాజు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి గా నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నీలం మధు మన అందరి బిసి ముద్దు బిడ్డ అని, మనమందరం కలిసి ఒక బిసి నాయకున్ని ఖచ్చితంగా గెలుపించు కోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. నీలం మధుకు అండగా సిఎం రేవంత్ రెడ్డి ఆశీర్వాదాలు మరియు సంగారెడ్డి నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే తూర్పు నిర్మలా జయప్రకాశ్ రెడ్డి అండదండలు ఉన్నాయని అదేవిధంగా మెదక్ నుండి మైనం పల్లి హనుమంతరావు మరియు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సపోర్ట్ పూర్తిగా ఉన్నదని, అదేవిధంగా మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలందరూ ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సదాశివపేట నుండి పాజ్జి భాయ్, హైటెక్ ఖదీర్, రమేష్, బోయిని రమేష్, మహేష్, రామన్న, తిర్మల్, శ్రీనివాస్, జంగన్న, నందు, సోమశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల పరిశీలన పూర్తి

**మెదక్ పార్లమెంట్ పరిధిలో 54 మంది అభ్యర్థుల నామినేషన్ దాఖలు**
**స్క్రూటీని ద్వారా 53 అభ్యర్థుల నామినేషన్ ఆమోదించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్**
**(01) ఇండిపెండెంట్ అభ్యర్థి కళ్ళు నరసింహులు గౌడ్ సంగారెడ్డి నామినేషన్ తిరస్కరణ**




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల పరిశీలన కార్యక్రమం పూర్తయింది.ఎన్నికల సాధారణ పరిశీలకులుగా సమీర్ మాధవ్ కుర్కోటి, పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్ ఆధ్వర్యంలో పరిశీలన చేపట్టగా.. పలు పార్టీల అభ్యర్థులు హాజరయ్యారు.మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ కు54 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 53 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగానే ఉన్నాయని(01) నామినేషన్ తిరస్కరించడం జరిగిందని రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్ తెలిపారు.మెదక్ జిల్లా కలెక్టరేట్ లోని ఆర్. ఓ.కార్యాలయం లో శుక్రవారం కొనసాగుతున్న స్క్రూటినీ ప్రక్రియ.స్క్రూటినీ లో అవలంబించనున్న విధానాలను నామినేషన్ వేసిన అభ్యర్థులకు తెలియజేసిన రిటర్నింగ్ అధికారి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని అభ్యర్థులకు సూచించిన ఆర్. ఓ.ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఈనెల 18 నుంచి 25 వరకు కొనసాగిన నామినేషన్ ప్రక్రియలో భాగంగా మొత్తం 54 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కళ్ళు నరసింహులు గౌడ్ ఎన్నికల నియమావళి ప్రకారం కొత్త ఓటర్ల లిస్టు, పార్ట్ నెంబర్, సీరియల్ నెంబర్, ప్రపోజల్స్ సరైన పత్రాలు సమర్పించని సందర్భంలో స్క్రూట్ నీలో భాగంగా నామినేషన్ను తిరస్కరించడం జరిగిందని వివరించారు. 53 మంది నామినేషన్లను ఆమోదించడం జరిగిందని చెప్పారు.రేపు కేంద్ర ప్రభుత్వం సెలవు దినంగా ఉంది కాబట్టి నామినేషన్ ఉపసంహరణకు చేసుకునేవారు. ఈరోజు 5 గంటల తర్వాత నుండి ఉపసంహరణ ఫామ్ సబ్మిట్ చేయవచ్చుని, తదుపరి 29.04.202 సోమవారం సబ్మిట్ చేయాలని చెప్పారు. అభ్యర్థి వ్యయానికి సంబంధించి సంబంధించిన పుస్తకాలు అభ్యర్థులకు అందజేయడం జరిగిందని నామినేషన్ వేసిన అభ్యర్థులు తప్పనిసరిగా బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాలని సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించినప్పుడు ముందస్తు అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. అభ్యర్థుల ఖర్చులు ఆ అకౌంట్ ద్వారానే నమోదు చేయడం జరుగుతుందన్నారు..ఎలక్షన్ ఏజెంట్ రాండమైజేషన్ ప్రక్రియలో హాజరుకావాలని అసెంబ్లీ కాన్స్టెన్సీ పరిధిలో పోలింగ్ స్టేషన్స్ అలాట్మెంట్ చేయడం జరిగిందని ఈవీఎం రిలేటెడ్ కార్యక్రమాల్లో పాల్గొనడానికి పోలింగ్ ఏజెంట్లను నియమించుకోవాల్సి ఉంటుందని హోమ్ ఓటింగ్ ప్రక్రియలో 85 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులు 40% పైబడిన వికలాంగులకు ఫారం 12 డి అందజేయడం జరిగిందని ఏ రోజు ఎక్కడ హోమ్ వోటింగ్ జరుగుతుందనే పూర్తి వివరాలు లిస్ట్ అందజేయడం జరుగుతుందని బూత్ లెవెల్ ఏజెంట్ హాజరై ఓటింగ్ ప్రక్రియను పరిశీలించవచ్చని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు ఆర్డీవో నరసాపూర్, ఆర్డీవో మెదక్, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో పోస్టల్ ఓటింగ్ సెంటర్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు ఈ ఓటింగ్ ప్రక్రియ ఎలా జరుగుతుందనే విషయాన్ని పరిశీలించవచ్చని అన్నారు ప్రతిరోజు నివేదికల మీద పొలిటికల్ పార్టీ ప్రతినిధుల సంతకాలు చేయవలసి ఉంటుందనిఅన్నారు. క్రిమినల్ కేసులు వివరాలు కి వస్తే ముగ్గురు అభ్యర్థులు క్రిమినల్ కేసులు ఉన్నాయని రఘునందన్ రావు (బిజెపి) నీలం మధు( కాంగ్రెస్) వెంకటరామిరెడ్డి (బి ఆర్.ఎస్) మూడుసార్లు న్యూస్ పేపర్లో వారికి ఇచ్చిన సి1, సి1, సి2, సి3 ప్రొఫార్మాలు ప్రచురణ చేయాల్సి ఉంటుందని దానికి సంబంధించిన తేదీలు కూడా వారికి నామినేషన్ పేపర్లు సబ్మిట్ చేసినప్పుడే చెప్పడం జరిగిందని అన్నారు ర్యాలీలు, సభలు సమావేశాలు నిర్వహించి నప్పుడు తప్పనిసరిగా ఏఆర్ఓ నర్సాపూర్, ఏఆర్ఓ మెదక్ 48 గంటల ముందు అనుమతి కొరకు సువిధ పోర్టల్ లో దరఖాస్తు చేయవలసి ఉంటుందని 24 గంటలు లోపు అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు అనుమతి లేకుండా ఎన్నికల నియమాలు ఉల్లంఘించి ఎటువంటి నిర్ణయాలు తీసుకున్న సంబంధిత అభ్యర్థిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు.అనంతరం ఎన్నికల సాధారణ పరిశీలకులుగా సమీర్ మాధవ్ కుర్కోటి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారుమెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో ఎన్నికల సమర్థవంతంగా నిర్వహించడానికి రిటర్నింగ్ అధికారి తీసుకుంటున్న చర్యలు ,చెక్పోస్టుల ద్వారా తనిఖీలు, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల నమోదు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని ఇదే వరవడి కొనసాగించి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు పాల్గొన్నారు.



# చేవెళ్ల గడ్డపై గులాబీ జెండా ఎగరేద్దాం : ఎమ్మెల్యే గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్, రానున్న పార్లమెంటు ఎన్నికలలో చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ భారీ మెజారిటీతో గెలువడం ఖాయమని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఖాజా నగర్ , మహాత్మా గాంధీ నగర్, పీజేఆర్ నగర్, ఎన్టీఆర్ నగర్, దత్తాత్రేయ నగర్, తారకరామ నగర్లలో పాదయాత్ర నిర్వహించి కారు గుర్తుకు ఓటువేసి అభ్యర్థిని అత్యధిక మెజారటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ... మరోసారి చేవెళ్ల గడ్డపై గులాబీ జెండా ఎగరేద్దాం అని అన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో అభివృా ఎద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామని, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృాఎద్ధి చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. ఎవరెన్ని చెప్పినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వైపే ఉన్నారని, ఈ ఎన్నికలలో ఎక్కువ స్థానాలను గెలిపిస్థారని ధీమాను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఖైసర్ భాయ్, సమాద్ భాయ్, జోగిపేట భాస్కర్, చిన్నోళ్ళ శ్రీను, జగదీష్, సంతోష్, మహమూద్ భాయ్, రాము, అల్లాబఖష్, కటిక రవి, సంపత్ రావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## అందరూ కలిసికట్టుగా పనిచేసి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో మహిళతో గెలిపించాలి : సింగిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి



కూకట్‌పల్లి, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబం లాంటిదని ఇంటి సమస్య ఇంట్లోనే పరిష్కరించుకోవాలని కాదని రచ్చకెక్కితే అలాంటి వారిని పార్టీ ఎట్టి పరిస్థితులోను ఉపేక్షించభోదని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, గ హెచ్చరించారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్, కోఆర్డినేటర్ వినయ్ రెడ్డిలతో కలిసి నియోజకవర్గస్థాయి నాయకులతో శుక్రవారం బాలానగర్లోని పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హరివర్ధన్ మాట్లాడుతూ ఐదు నుంచి పది మందితో బూత్ కమిటీల ఏర్పాటును ఒకటి రెండు రోజుల్లోనే పూర్తి చేయాలన్నారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరూ సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టు పెట్టొద్దు అన్నారు. ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలువు అభివృాఎద్ధికి మలువు అని మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం లో పట్నం సునీత గారు ఎట్టి పరిస్థితుల్లో గెలిచి తీరాలన్నారు. ఎంపీ గెలువు ద్వారా నియోజకవర్గ ప్రజలకు అండ, గౌరవం, గుర్తింపు కల్పిస్తాయన్నారు. ఎన్నికల అనంతరం నియోజకవర్గంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. డివిజన్ నాయకులు ప్రతి ఒక్క కార్యకర్తను కలువుకొని పోవాలని విభేదాలను విడిచిపెట్టాలని సూచించారు. కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి మాట్లాడుతూ నాయకులు అందర్నీ కలువు కొని వెళ్లాలన్నారు. ఎవరు తనను వ్యక్తిగతంగా పిలవలేదని భావించవద్దన్నారు. పార్టీ గెలువు మనందరి పైన ఉందన్నారు. ఎన్నికలలో కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో ప్రభుత్వంలో కమిటీల్లో మంచి గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకురాలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఎన్ ఎస్ యుఐ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే శ్రీరామరక్ష... బండి రమేష్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కార్యకర్తల సమన్వయమే పార్టీకి శ్రీరామరక్ష అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్ అన్నారు మూసాపేట డివిజన్లోని పార్టీ నాయకులు కార్యకర్తలతో మూసాపేటలో గురువారం రోజున ఆయన సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ పార్టీ ఓటు తో పాటు న్యూట్రల్ ఓటర్స్ ను కూడా ఆకర్షించేలా నాయకుల నుంచి బూత్ ఏజెంట్ వరకు గట్టిగా కృాఎషి చేయాలని సూచించారు. కార్యకర్తలు. ఇంటి దగ్గర ఉన్న ఓటరును బూత్ దగ్గరకు తీసుకొచ్చి ఓటు వేయించుకునే బాధ్యత కార్యకర్తలదే అన్నారు. కార్యకర్తలు సూచించిన సూచన సలహాలను అధిష్టానం దృాఎష్టికి తీసుకెళ్తానని బండి రమేష్ పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు పెంటయ్య, తూము శ్రీనివాస్, తూము ఎల్లారావు, తూము వేణు, తూము సంతోష్, కొప్పిశెట్టి రాఘవేంద్ర, మనోజ్ ,నారాయణ, వెంకటేష్ ,చున్ను పాషా, తదితరులు పాల్గొన్నారు.



## చేవెళ్ల లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలువు మద్దతుకై వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రిక్షావుల్లర్స్ కాలనీ పలు కాలనీలలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని అన్నారు. ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు. పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో నామినేషన్ల ఫారాలను పరిశీలించిన జనరల్ అబ్జర్వర్ పి.ఐ.శ్రీవిద్య



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ పార్లమెంట్ నియోజవర్గానికి సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లోని ఏన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జనరల్ అబ్జర్వర్ పి.ఐ.శ్రీవిద్య పరిశీలించారు. ఈ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కార్యక్రమంలో నియోజకవర్గం ఏన్నికల రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి,జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఫిర్యాదులు-సూచనల స్వీకరణ చెపడుతాం

### అనుదీప్ దురిశెట్టి,హైదరాబాద్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్-09 పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏన్నికల అంశాలకు సంబంధించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు,అభ్యర్థులు ఏన్నికల పరిశీలకు ఫిర్యాదులు,సూచనలు చేయవచ్చని హైదరాబాద్ పార్లమెంట్ ఏన్నికల రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి సూచించారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సాధారణ పరిశీలకులుగా ఐ.ఏ.ఎస్.అధికారి పి.ఐ.శ్రీవిద్యను కేంద్ర ఏన్నికల సంఘం నియమించిందని ఆయన తెలిపారు. హైదరాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని ఏన్నికల సంబంధిత అంశాలపై ఫిర్యాదులు చేయదలచిన వారు జనరల్ అబ్జర్వర్‌ను సెల్ 9154342023 అనే నెంబర్‌ను సంప్రదించాలని ఆయన తెలిపారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంనకు సంబంధించిన వినతులను తీసుకొనుటకు జి.హెచ్.ఎం.సి. ప్రతి రోజు బంజారహిల్స్ రోడ్ నెం.12,సిటీ మేనేజర్స్ ట్రైనింగ్ సెంటర్,3వ అంతస్థు,హైదరాబాద్‌నందు ప్రతి రోజు ఉదయం 8.30 గంటలనుంచి 9.30 గంటల మధ్యన నేరుగాకల్సి ఫిర్యాదులు,సూచనలు అందజేయవచ్చని ఆయన చెప్పారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు,పోటీలో ఉన్న అభ్యర్థులు,ఇతరులు తమ సమస్యలను రాత పూర్వకంగా ఇవ్వవచ్చని రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి వలీఉల్లా సమీర్‌ను సత్కరించిన కాంగ్రెస్ పార్టీ నేత కె. వేంకటేష్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి వలీఉల్లా సమీర్‌ను కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుపించుకుంటామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,చార్మినార్ నియోకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇన్‌ఛార్జ్ కె. వేంకటేష్ అన్నారు. గురువారం రాత్రి చాదర్‌ఘాట్‌లో నూతనంగా ప్రారంభించిన హైదరాబాద్ లోక్‌సభ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పార్టీ అభ్యర్థి వలీఉల్లా సమీర్‌ను కె. వేంకటేష్ మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కె. వేంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధీష్టానం కాంగ్రెస్ పార్టీ తరపున హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా వలీఉల్లా సమీర్ పేరును ప్రకటించినందుకు నియోజకవర్గం పార్టీ నేతలు,కార్యకర్తలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని ఆయన చెప్పారు. హైదరాబాద్ పార్లమెంట్ స్థానానికి ఎందరో పోటీ పడిపడినప్పటికి, వలీఉల్లా సమీర్‌కు పార్టీ ఆధీష్టానం ఆయనకే పార్టీ టిక్కెట్టును అందజేయడం ఎంతో అభినందనీయమన్నారు. మైనార్టీ వర్గానికి చెందిన సమీర్ వలీఉల్లాను భారీ మెజారిటీతో గెలిపించుకోడానికి పాతబస్తీకి చెందిన పార్టీ నేతలు,కార్యకర్తలు, ప్రజలు అహర్నిశలు పాటుపడతామన్నారు.

# రంజిత్ రెడ్డిని గెలిపించుకుందాం అభివృద్ధి చేసుకుందాం



## కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో రంజిత్ రెడ్డి గెలుపు కోసం విస్తృత ప్రచారం



కూకట్ పల్లి మేజర్ న్యూస్, చెవెళ్లే పార్లమెంట్ ఎంపీగా రజిత్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని అభివృఎద్ధి చేసుకుందామని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని పార్లమెంట్ ఎన్నికలలో ఆల్విన్ కాలనీ డివిజన్ తరవున అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవడానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు సంజీవ రెడ్డి, బి.కృాఎష్ణ ముదిరాజ్ గార్లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి డివిజన్ పరిధిలోని ధరణి నగర్లో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ హస్తం గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కరపత్రాలు పంచుతూ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి .డాక్టర్.జి రంజిత్ రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృాఎష్ణ గౌడ్, సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, గుడ్ల శ్రీనివాస్, సంగమేష్, అగ్రవాసు, బాలస్వామి, పి.రాజబాబు, మహేందర్ రెడ్డి, సత్యనారాయణ, గోపాల్, చారి, రాజు యాదవ్, వెంకటేశ్వరరావు, అంథోనీ రెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాస్ గుప్తా, ప్రసాద్, కాపా శ్రీనివాస్, మహేష్, మీసాల జనయ్య, సన్యాసిరావు, బాలస్వామి సాగర్, ప్రకాష్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, రాజ్యలక్ష్మి, శ్యామల, సూర్యకుమారి, పర్వీన్, యస్మిద్, మహముదా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ బస్తి కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బెరియాట్రిక్ సర్జరీతో హై-బిఎమ్ఐ పేషెంట్స్‌లో మధుమేహం దూరం - కేర్ ఆసుపత్రి వైద్యుల ఘనత



సోమాజిగూడ/మేజర్ న్యూస్: జీవనశైలి కారణంగా చాలామంది ప్రజలు మధుమేహం మారిన పడుతున్నారు. ఇది ఒకసారి వచ్చిందంటే దీని నుంచి బయటపడటం దాదావు అసాధ్యం. ఈ వ్యాధి వచ్చినవారు మందులు తీసుకుంటూ, జీవనశైలి మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. అయితే ఇటీవల ఒరిస్సా రాష్టానికి చెందిన ముగ్గురు వ్యక్తులు హై బి.ఎం.ఐ. తో బాధపడుతూ డయాబెటిస్ నుంచి పూర్తిగా బయటపడ్డారు . దశాబ్ద కాలంగా పోరాడుతున్న వారు కేర్ ఆసుపత్రి బంజారాహిల్స్లో ట్రాన్స్ఫర్మేటివ్ సర్జరీ తో ఉపశమనం పొందగలిగారని కేర్ ఆసుపత్రి బంజారాహిల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ సయ్యద్ కమ్రాన్ హుస్సేన్ ఈ రోజు విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ట్రాన్స్ఫర్మేటివ్ సర్జరీ తరువాత వారు డయాబెటిస్ మందులు వాడాల్సిన అవసరం లేకుండా పోయింది. ఇప్పుడు ఆరోగ్యకరమైన జీవితం గడుపుతున్నట్లు డయాబెటిస్ లేదా మెటబాలిక్ సర్జరీ అని పిలిచే ఈ సర్జరీని లాపరోస్కోపికల్‌గా పర్ఫార్మ్ చేస్తారు. ఈ సర్జరీలో భాగంగా హార్మోన్ ఉత్పత్తిని ప్రేరేపించడానికి కడుపు, పేగులను తిరిగి మారుస్తారని కేర్ ఆసుపత్రి వైద్యులు డా. వేణుగోపాల్ పరీక్, సీనియర్ కన్సల్టెంట్ జి.ఐ, లాపరోస్కోపిక్ రోబోటిక్ బారియాట్రిక్ సర్జన్, ఈ రోజు విడుదల చేసిన ఓకే పత్రిక ప్రకటనలో తెలిపారు . బెరియాట్రిక్ సర్జరీతో మధుమేహం దూరం అధిక బరువుతో ఇబ్బంది పడుతున్నవుడు కొంతమంది పొట్టను తగ్గించుకోవడానికి సిద్ధమవుతారు. వ్యాయామం చేయడం, భోజనం తగ్గించినా పొట్ట ఇంచుకూడా తగ్గకపోవడంతో బెరియాట్రిక్ సర్జరీకి వెళ్తారు. అలా వెళ్లిన వారికి మధుమేహం కూడా పూర్తిగా తగ్గిపోతుందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. మందులు ఏ మాత్రం వాడాల్సిన అవసరం ఉండదని చెబుతున్నారు. ఈ సర్జరీ చేయించుకున్న ఆ ముగ్గురు శ్రీ వినిత్ కుమార్ బన్సాల్ (35), శ్రీ వినయ్ కుమార్ బన్సాల్ (35), శ్రీ మదన్ చందర్ బారిక్ (45) కొద్దీ కాలంగా హై బి.పి , అధిక నియంత్రిత చక్కెరలు మరియు ఊబకాయం కారణంగా వారికి వెన్నునొప్పి, కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులు, శ్వాస ఆడకపోవడం, రక్తపోటు, నిద్రలేకపోవడం , భారీ గురకతో సమస్యల తో బాధపడుతూ కొంతకాలంగా రోజూ మందులు వాడుతున్నా, వారి రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలోకి రాకపోవటంతో చివరికి ట్రాన్స్ఫర్మేటివ్ సర్జరీ చేయించుకుని వారి తగిన ఆరోగ్య సమస్యలు నుండి ప్రాణాలు కాపాడుకోగలిగారు అని కేర్ ఆసుపత్రి డా. వేణుగోపాల్ పరీక్, సీనియర్ కన్సల్టెంట్ జి.ఐ, లాపరోస్కోపిక్ రోబోటిక్ బారియాట్రిక్ సర్జన్ తెలిపారు.

# హైటెక్స్‌లో రెన్యూయాక్స్ 8వ ఎడిషన్ ప్రారంభం





హైదరాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ బి2బి ఎగ్జిబిషన్ ఆర్గనైజర్ ఇన్ఫార్మా మార్కెట్స్ ఇన్ ఇండియా, హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో రెన్యూయాక్స్ 8వ ఎడిషన్‌ను విజయవంతంగా ప్రారంభించింది. పర్యావరణ అనుకూల మరియు హరిత విద్యుత్ పై దృాఎష్టి సారించి దక్షిణ భారతదేశవు వునరుత్పాదక ఇంధన ఆవిష్కరణలను ప్రదర్శించేందుకు నిర్వహిస్తున్న ఈ ఎక్స్‌పో లో 5000 మంది సందర్శకులు 150+ దేశీయ మరియు అంతర్జాతీయ ఎగ్జిబిటర్లు చేసిన ఆవిష్కరణలను అన్వేషించారు. ఈ ఎక్స్‌పో ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా భాగ్యతేజ్ రెడ్డి, డైరెక్టర్ పవర్ యుటిలిటీస్, పిడబ్ల్యుసి , ఎన్ జానయ్య, వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ స్టేట్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్; అజయ్ మిశ్రా, ఐఏఎస్ , ప్రస్తుతం ఛైర్మన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తెలంగాణ రాష్ట్ర సలహాదారు, ఎనర్జీ కమిటీలు, ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, హైదరాబాద్; యోగేష్ ముద్రాస్, మేనేజింగ్ డైరెక్టర్, ఇన్ఫార్మా మార్కెట్స్ ఇన్ ఇండియా మరియు రజనీష్ ఖట్టర్, సీనియర్ గ్రూప్ డైరెక్టర్, ఎనర్జీ పోర్ట్‌ఫోలియో, ఇన్ఫార్మా మార్కెట్స్ ఇన్ ఇండియా తో సహా ప్రముఖులు హాజరయ్యారు. ఇన్ఫార్మా మార్కెట్స్ ఇండియా , మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ ముద్రాస్ మాట్లాడుతూ, రెన్యూయాక్స్ అనేది దక్షిణ భారతదేశంలో వునరుత్పాదక ఇంధనం కోసం నిర్వహిస్తున్న ముఖ్యమైన ప్రదర్శన . పర్యావరణ అనుకూల ఇంధన పరిష్కారాల పట్ల భారతదేశం యొక్క నిబద్ధతను మరియు వునరుత్పాదక ఇంధన రంగంలో దాని నాయకత్వాన్ని నొక్కిచెప్పే ఆవిష్కరణలు మరియు వ్యవస్థాపక వెంచర్లు ఇక్కడ ప్రదర్శిస్తున్నారు. రెన్యూయాక్స్ 2024లో భాగంగా సీఈఓ రౌండ్‌టేబుల్‌తో సహా పలు కాన్ఫరెన్స్‌లు సైతం జరుగనున్నాయి అని అన్నారు.

## లీలా ప్యాలెస్‌లు, హొటల్‌లు, రిసార్ట్‌లు ప్రశంసలు పొందిన షెఫ్స్ ఎట్ ది లీలా 6వ ఎడిషన్

### ది లీలా ప్యాలెస్ బెంగళూరులో షెఫ్స్ ఎట్ ది లీలా 6వ ఎడిషన్ వేడుకలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: లీలా ప్యాలెస్‌లు, హోటళ్లు మరియు రిసార్ట్‌లు 'షెఫ్స్ ఎట్ ది లీలా'ని ఆరవ ఎడిషన్ కోసం ది లీలా ప్యాలెస్ బెంగళూరుకు తిరిగి ఇస్తున్నట్లు ప్రకటించింది, 2022లో ప్రారంభమైనప్పటి నుండి పూర్తి వృాఎత్తాన్ని పూర్తి చేసింది. 'షెఫ్స్ ఎట్ ది లీలా' 'డీన్ విత్ అస్' (రూపాలి డీన్ మరియు ఆకాంక్ష డీన్) సహకారంతో ప్రఖ్యాత వంటల చొరవ, ప్రపంచవ్యాప్తంగా మహిళా పాకశాస్త్ర ప్రతిభను ప్రేరేపించడం, గుర్తించడం మరియు సాధికారత కల్పించడం లక్ష్యంగా ఉంది. మే 1వ తేదీ మరియు 2వ తేదీల్లో షెడ్యూల్ చేయబడిన ఈ ఈవెంట్‌లో ప్రఖ్యాత భారతీయ మహిళా చెఫ్‌లు-రాధిక ఖండేల్‌వాల్, ప్రేరణా బండల్, దేవికా కుమారి పాల్గొనే పాక నైవుణ్యం యొక్క ప్రదర్శనను వాగ్దానం చేస్తుంది. ప్యానెల్ చర్చలు, ఇంటరాక్టివ్ సెషన్‌లు, పాక ప్రదర్శనల ద్వారా, ఈవెంట్ పాక వృాఎత్తిలో వైవిధ్యాన్ని ప్రోత్సహించే వారసత్వాన్ని కొనసాగిస్తుంది. ఈ భారతీయ మహిళా చెఫ్‌లు, వారి ఆవిష్కరణ వంటకాలు, నైవుణ్యానికి ప్రసిద్ధి చెందారు, వారి విలక్షణమైన వంటకాలు, పాక వివరణలతో మరవురాని భోజన అనుభవాన్ని రూపొందిస్తారు. 1వ రోజు, చెఫ్ రాధిక ఖండేల్వాల్, చెఫ్ ప్రేరణా బండల్, చెఫ్ దేవికా కుమారి ప్యానల్ డిస్కషన్ కోసం ఏకమై హాస్పిటాలిటీ యూనివర్శిటీల నుండి యువ పాక ఔత్సాహికులతో, ది లీలా ప్యాలెస్ బెంగళూరు, ది లీలా భారతీయ సిటీకి చెందిన లేడీ అసోసియేట్‌లతో కలిసి పాల్గొంటారు. ఈ సందర్భంగా వ్యాఖ్యానిస్తూ, లీలా ప్యాలెస్‌లు, హోటల్స్ అండ్ రిసార్ట్స్, సౌత్ ఇండియా ఏరియా వైస్ ప్రెసిడెంట్ మాధవ్ సెహగల్ మాట్లాడుతూ, షెఫ్స్ ఎట్ ది లీలా ప్రోగ్రామ్ భారతీయ మహిళా చెఫ్‌లను జరువుకోవడానికి మరియు మా వంటశాలలలో యువ ప్రతిభకు మద్దతు ఇవ్వడానికి మా నిబద్ధత. ఈ కార్యక్రమం బెంగళూరు, జైపూర్, గుర్గావ్, చెన్నైలో ప్రారంభించి భారతదేశం అంతటా పర్యటించి, ఇప్పుడు దాని ఆరవ ఎడిషన్‌లో నమ్మ బెంగుళూరుకు తిరిగి వచ్చినందుకు నేను థ్రిల్ అయ్యాను. ఈ ఈవెంట్‌లు పాకశాస్త్రంలో మహిళల విజయాలను ప్రోత్సహించడంలో మా దృాఎఢమైన నిబద్ధతను హైలైట్ చేస్తున్నప్పటికీ, ఈ కార్యక్రమం స్వయంగా పాక కళలలో వృాఎత్తిని కొనసాగించాలనుకునే మహిళలకు మద్దతునిస్తుంది, ప్రోత్సహిస్తుంది మరియు ప్రేరేపిస్తుంది. మరీ ముఖ్యంగా, వర్ధమాన ప్రతిభావంతులకు రోల్ మోడల్స్ అయిన ప్రముఖ షెఫ్‌లతో వేడుకలు జరువుకోవడానికి ఇది ఒక వేదిక అవుతుంది.

## అపోలో హాస్పిటల్స్ 7వ జెసిఐ గుర్తింపు పొందింది

### అపోలో హాస్పిటల్స్ గ్రూప్ రికార్డు స్థాయిలో ఏడు జెసిఐ అక్రిడిటేషన్లను సాధించింది

మాదాపూర్, మేజర్ న్యూస్ : అపోలో హాస్పిటల్స్ గ్రూప్ చెన్నైలోని అపోలో గ్రీమ్స్ రోడ్‌లోని తమ ఫ్లాగ్‌షిప్ హాస్పిటల్‌కు జాయింట్ కమిషన్ ఇంటర్నేషనల్ (జెసిఐ) వరుసగా ఏడవ అక్రిడిటేషన్‌ను గురువారం ప్రకటించింది. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు ఆరోగ్య సంరక్షణ డెలివరీ, రోగుల భద్రత మరియు నాణ్యమైన ఫలితాలలో అపోలో యొక్క దృాఎఢమైన అంకితభావాన్ని వునరుద్ఘాటిస్తుందని ఆసుపత్రి ఇక్కడ ఒక ప్రకటనలో తెలిపింది. అక్రిడిటేషన్ వైవు ప్రయాణం 2005లో ఢిల్లీలో ప్రారంభమైంది, ఇది ప్రపంచ ఆరోగ్య సంరక్షణ ప్రమాణాలకు అనుగుణంగా అపోలో యొక్క నిబద్ధతలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. అప్పటి నుండి, వివిధ ప్రదేశాలలో ఉన్న అపోలో హాస్పిటల్స్ ఆరోగ్య సంరక్షణ సదుపాయంలో శ్రేష్ఠత కోసం కృాఎషి చేస్తూ ఇలాంటి ప్రయాణాలను ప్రారంభించాయి. చెన్నైలో, ఈ ప్రయాణం 2006లో ప్రారంభమైంది మరియు ఆసుపత్రి ఇటీవలే మార్చి 2024లో తన 7వ రీ అక్రిడిటేషన్‌ని పూర్తి చేసింది, అంతర్జాతీయ ప్రమాణాలకు స్థిరమైన కట్టుబడి ఉన్నట్లు ప్రదర్శిస్తోంది. అదేవిధంగా, హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్స్ 2006లో తమ ప్రయాణాన్ని ప్రారంభించి, మార్చి 2024లో చెన్నైతో ఏకకాలంలో తమ 7వ రీయాకడిటేషన్‌ను సాధించాయి.

